సినీ విలేఖరి నమస్కారమండీ — వోణీ కుమారిగారూ!

తార వోణీకుమారి నమస్కారమండీ మీరూ సినీమా

వి నేనూ "సినీ శ్రేయస్సు" పత్రికకు సినీ రిపోర్టర్‌ని మీవంటి ప్రసిద్ధ సినిమా నటిని మినీ యింటర్‌వ్యూ చేయటం నాకు ఆనందంగా వుంది! మీనుండి కొన్ని మాటలు విని — లవి మా పాఠకులకు ప్రీతిగలగి అంద చేయాలనుకుంటున్నాను

వో "నాకు అభ్యంతరం లేదు ఎందుకంటే నేను ప్రిపేర్ అయివున్నాను" అన్నది వోణీకుమారి వోణీ సర్దుకుంటూ

వి ప్రిపేర్ అవడం అంటే — యీ సినీ లేదా మినీ యింటర్‌వ్యూ కా

వో అదే నండి యింటర్‌వ్యూకి కాదు — ప్రజా శ్రేయస్సుకొరకు! ప్రజాసేవయేనాధర్మం

వి వోణీ కుమారి గారూ! మీ పేరులో ఏదో ప్రత్యేకత వుందని చాలా మందిభావన నా భావన కూడా అదేదో తెలియ చేస్తారా?

వో ఓ — అదా! మరే — నేను సినిమాల్లో ఎల్లప్పుడూ వోణీలు వేసుకుంటుంటాను [అంటే లంగాలు గూడా ధరించి] కదండీ — అదీ కాక నేను వేసిన మొదటి సినిమాలో వోణీ లమ్ముతూ పాట పాడతాను అన్నమాట! అందుకు ఆ పేరు స్థిరపడింది నా లసలు పేరు నవ్వులకుమారి

వి ఆ పేరూ మీరే పెట్టుకున్నారా?

వో ఏముందండి — మా తల్లిదండ్రుల కష్టదశలో నేను పుట్టానట! వాళ్ళ జీవితాలు నవ్వులమయం కావాలని నాకు ఆ పేరు పెట్టారు

వి సరే నవ్వుల వోణీల కుమారిగారు — మీ కిష్టమైన నటులు ఎవరో తెలుపుతారా?

వో నేను ఎపుడూ నా సినిమా లే చూస్తుంటాను అందువల్ల వేరే యిష్టమైనవాళ్ళు నాకు లేరు నాకు వేరే సినిమాలూ చూసే తీరిక లేదు ట్వంటీఫోరవర్స్ షూటింగులే కదా

వి అలాగా! కుమారిగారు — మీరు సినిమాల్లో చేరకపోయివుంటే ఏం చేసుండే వారు?

వో గడ్డి కోసేదాన్ని! ఈ వోణీలకు బదులు చీరెలు కట్టేదాన్ని

వి అదేమిటి? గడ్డి కోయటం అంటే

వో అవునండీ — యింట్లో గార్డినింగ్ చేసుకుంటూండేదాన్ని

వి మరి మీరు డాక్టరయివుండేవారని యిదివరకు ఎక్కడో అన్నారట!




వో అవునవును గుర్తొచ్చింది అన్నానుకాబోలు

వి అంటే మీరు ఇంటర్మీడియట్‌లో బయాలజీ గ్రూపు తీసుకున్నారా?

వో లేదండీ — ప్రయివేటుగా ఆరోక్లాసు దాకా చదివాను

వి మరి డాక్టర్ అవడంమాట

వో అవునండి—చిన్నపుడు మా బామ్మకి వంట్లో బావుండకపోతే — నేను దగ్గరుండి — వేళకి మందు పట్టేదాన్ని — ఆవిడంటూ వుండేది — "నువ్వు తప్పకుండా డాక్టర్ అవుతావే" అని

వి ఓహో! ఆవిధంగా డాక్టర్ అయివుండేవారా?

వో అవును — కాని యిపుడు మా బామ్మగారు లేరు

వి మీ బామ్మగారి మరణానికి మా సానుభూతి!

వో అది మాకు ఒక తెలియని అనుభూతి! ఎందుకంటే అంగడిలో అన్నీ దొరుకుతాయి కాని బామ్మలు మాత్రం దొరకరు కదండీ!

వి అలాగా! కుమారిగారు — యీ పండుగ శుభ సమయంలో ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి?

వో ప్రతీవాళ్ళూ నవ్వుతూ — కళకళలాడుతూ పండుగ జరుపుకోవాలి నావి నాలుగు సినిమాలు రిలీజ్ అవుతాయి అవి చూడాలి

వి కరువు కాటకాలతో బాధపడుతున్న ప్రజలకు అది సాధ్యం కాదేమో?

వో చూడండి— ఈ పండుగ చాలా ముఖ్యమైనగి లేని వాళ్ళకు — జాతీయం చేయబడిన బ్యాంకులు భారీగా ఋణాలు యివ్వాలి అపుడే అందరూ పండుగ జరుపుకోవచ్చు

వి మీకు బ్యాంకుల గురించి కూడా తెలుసన్నమాట —

వో ఓ—యస్! నాకు బ్యాంకు ఎకౌంట్ వుందిగా!

వి చాలా సంతోషం వోణీకుమారిగారు— మీవల్ల మాకు చాలా విషయాలు తెలిసాయి మీరు చేస్తున్న ప్రజాసేవ గణనీయం! మీరు ఎల్లప్పుడు ఎవర్‌గ్రీన్‌గా వోణీలలో వుండాలని కోరుతాను

వో నమస్కారమండీ!

వి నమస్కారమండీ!